

## నేడు నల్లమల్లలో.. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

నాగర్ కర్నూల్ నవంబర్ 2( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా మర్లపాటి తండాలో వరద బాధితులకు రేపు మధ్యాహ్నం 1:00లకు ఎస్ ఎల్ బి సి వద్దకు చేరుకొని, ముంపు ప్రాంతాలను ఏరియల్ సర్వే పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు .అధికారులు , వివిధ విభాగాల చైర్మన్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు , నాయకులు, పత్రిక విలేకరులు, మీడియా ప్రతినిధులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ కోరారు




సోమవారం 3 నవంబర్ 2025 పేజీలు : 10

# శ్రీశైలం- హైదరాబాద్ జాతీయ రహదారి పై రాకపోకలు షురూ

- ట్రాఫిక్ ప్రికాషన్స్.. పాటించిన ఎస్ ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ బృందం
- విపత్తు సహాయక చర్యలు పాల్గొన్న ఉన్నత పోలీస్ అధికారులు
- సహాయక చర్యల్లో ముమ్మురంగా పాల్గొన్న.. కాంట్రాక్టర్
- భారీ వర్షంతో.. అలుగులు ముత్తటిల ప్రవాహంతో ..
- రోడ్డు వంతెన కూలింది.. ఆర్ ఓ సీఈ కృష్ణ ప్రసాద్



**నాగర్ కర్నూల్ నవంబర్ 2( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి).** ఎస్ ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ పవన్ కుమార్ రెడ్డి తన బృందంతో సహాయక చర్యల్లో ముమ్మురంగ పాల్గొని. ట్రాఫిక్ ప్రికాషన్స్ పాటిస్తూ.. వాహన దారులకు ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా.. రేఅనగా పగలనక రోడ్డు పనుల్లో, చురుకుగా మమేకమై రోడ్డు పునరుద్ధరణకై సహాయ సహకారాలు అందించారు. అదేవిధంగా సంఘటన స్థలంలో ఆర్ ఓ సి ఈ కృష్ణ ప్రసాద్, ఈ ఈ ధర్మారెడ్డి, డి ఈ రమేష్, ఎస్ఎస్ఆర్ అధినేత పవన్ కుమార్ రెడ్డితో కలిసి లతీపూర్ సమీపంలోని కూలిన వంతెన వద్ద హుటా హుటిన సందర్శించి సహాయక చర్యలు పరిశీలించి రాకపోకుల కొరకు ఉన్నత అధికారులు కాంట్రాక్టర్ బృందంతో రాకపోకలు జరిగే విధంగా రోడ్డు పనులను వేగవంతం చేశారు. తద్వారా ఆదివారం శ్రీశైలం- హైదరాబాద్ జాతీయ ఎన్ హెచ్ 765 పై మధ్యాహ్నం ఒకటి గంట నుంచి రాకపోకలు ప్రారంభం అయ్యాయని ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన ఆర్వో కృష్ణ ప్రసాద్ తెలిపారు.

### భారీ వర్షంతోనే వంతెన రోడ్డు డ్యామేజ్: ఆర్ ఓ సిఈ కృష్ణ ప్రసాద్

తుఫాన్ నేపథ్యంలో 27 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదు తో కుంభవృష్టితో చెరువులు కుంటలు నదుల అలుగులు పారడం ద్వారా వరద నీళ్లు క్రాస్ ఫ్లోటింగ్ తో ప్రవహించడం వల్లే శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి కోతకు గురైందని. ఆర్ ఓ సిఈ కృష్ణ ప్రసాద్, ఈ ఈ ధర్మారెడ్డి వ్యాఖ్యానించారు.. ఎస్ ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ పవన్ కుమార్ రెడ్డి బృందం పనుల్లో.. రోడ్డు ప్రికాషన్స్ పాటించడం అభినందనీయమని ఉన్నత అధికారులు కొనియాడారు. అదేవిధంగా అచ్చంపేట డివిజన్ డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్ రాకపోకలకు ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ట్రాఫిక్ కంట్రోల్ చేసినందుకు ప్రత్యేకంగా పోలీస్ శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నగర్ వన్ యోజనతో మయూరి పార్క్ సరికొత్త అందాలు

### 2 కోట్లతో అభివృద్ధి, సుందరీకరణ పనుల ప్రారంభం

మహబూబ్ నగర్ నవంబర్ 02 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) మహబూబ్‌నగర్ ప్రజలకు ఊపిరి పీల్చుకునే ఊటగా నిలుస్తున్న మయూరి పార్క్ త్వరలోనే కొత్త హరిత వనమాలికతో మెరవబోతోంది. నగర్ వన్ యోజన కింద రూ.2 కోట్ల వ్యయంతో పార్క్‌లో అభివృద్ధి, పునరుద్ధరణ, సుందరీకరణ పనులు చేపట్టామని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ డా. సి. సువర్ణ తెలిపారు.ఆదివారం ఆమె మయూరి పార్క్ బోటింగ్ ప్రదేశం వద్ద మొక్కను నాటి, ఆ తర్వాత సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర్ వన్ కింద రూ.70 లక్షలతో పూర్తి చేసిన రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ (15 కిలోవాట్లు), 11 సైకిళ్లు, పిల్లల ఆటపాటల పరికరాలు, టైగర్ ఫోటో పాయింట్ పునరుద్ధరణ, బటర్‌ఫ్లై మరియు కరెన్సీ పార్క్ సుందరీకరణ వంటి పలు పనులను ఆమె ప్రారంభించారు. తరువాత ఫోటో ఎగ్జిబిషన్‌ను సందర్శించి, ఇప్పటివరకు పూర్తయిన మరియు కొనసాగుతున్న అభివృద్ధి పనులపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అటవీ సిబ్బందితో చర్చించి, పార్క్ పరిరక్షణలో ప్రజా భాగస్వామ్యం అవసరమని సూచించారు.డా. సువర్ణ మాట్లాడుతూ “మహబూబ్‌నగర్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలకు పచ్చదనం అత్యవసరం. మయూరి పార్క్ వంటి ఊపిరి పీల్చుకునే ప్రదేశాలను సంరక్షించడం మనందరి బాధ్యత” అని పేర్కొన్నారు.తదుపరి ఆమె పిల్లల మర్రి వృక్షం, డీర్ పార్క్, మినీ జూ పార్క్, శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, మ్యూజియంలను సందర్శించి ఆసక్తిగా పరిశీలించారు.

# పల్లెల్లో కోతుల బెడద

**కొల్లాపూర్ నవంబర్ రెండు ప్రజా జ్యోతి.** పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలో కోతులు విచ్చలవిడిగా చలామణి అవుతున్నాయి మల్లేశ్వరం గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎంగంపల్లిపల్లి తాండ గ్రామంలో కోతులు ఎక్కువగా ఉండేది. అక్కడి గ్రామస్తులు తరిమికొట్టగా మల్లేశ్వరం గ్రామంలోకి వచ్చాయి. విచ్చలవిడిగా గ్రామాలలో ఇండ్ల లోపలకి చొరబడి అన్ని వస్తువులను పాడు చేస్తున్నాయి. అనంతరం పట్టణాలలో కోతుల బెడద వదిలి పల్లెల్లో గుంపులు గుంపులుగా విచ్చలవిడిగా ప్రజల పైకి వస్తున్నాయి. దీంతో వృద్ధులు, పిల్లలు, మహిళలు భయాందోళనకు గురిఅవుతున్నారు.కోతులు అడవులను వదిలి గ్రామాలలోకి విచ్చలవిడిగా ఇళ్లలోకి వచ్చేస్తున్నాయి. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అయితే గ్రామస్తులు కోతులను కొట్టేది ఎవరు గ్రామ ప్రజలను రక్షించేది ఎవరు అని గ్రామ ప్రజలు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. పొలాల దగ్గర రైతులు మొక్కల పంటలు కోసి కవర్లు పరిచి కవర్ల పైన మొక్కలు ఎండబెట్టిన మొక్కలను కూడా కోతులు తింటున్నాయి రైతులు కోతులను తరిమి కొట్టడానికి ప్రయత్నించిన అవి మళ్లీ తిరిగి రైతులపైకి ఎగబడడానికి ప్రయత్నం చేస్తున్నాయి రైతుల భయంతో గురవుతున్నారు.

కోతుల బెడదతో విసుగు చెందిన గ్రామస్తులు ఆ సమస్య నుంచి విముక్తి కనిపించాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

గ్రామం లో కొన్ని సంవత్సరాలు తరబడి కోతుల గుంపుల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు వాళ్లకు ఉన్న సమస్యను శాశ్వతంగా విముక్తి కలిగిస్తారని కోతులకు సంబంధిత అధికారులను కోరడమైనది.ఇళ్లల్లోకి ప్రవేశించి వండుకున్న ఆహారాన్ని తినేసి వెళ్లిపోతున్నా కోతులు. పంటలను ధ్వంసం చేస్తున్నాయి.ఇళ్లలోకి ప్రవేశించి వస్తువులను పాడుచేయడం, చిన్నారులపైనా, వృద్ధులపైనా దాడి చేయడం



వంటి అనర్థాలకు కారణమవుతున్నాయి. పండ్లు. కూరగాయల తోటలకు ఈ కోతుల వల్ల భారీ నష్టం వాటిల్లుతోంది. కొల్లాపూర్ సంబంధిత అటవీ శాఖ అధికారులు కోతులను బంధించి, వాటిని అడవుల్లో వదిలి వేస్తే బాగుంటుందని గ్రామా ప్రజల అభిప్రాయం.

## నవంబర్ 20వ తేదీన జరిగే బాలోత్సవ కమిటీ పిల్లల జాతరను జయప్రదం చేయండి

### బాలోత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ చెన్నయ్య



**కల్వకుర్తి, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తిలో నవంబర్20వ తేదీన జరిగే బాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాలోత్సవ పిల్లల జాతర కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నామని ఆ కార్యక్రమానికి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి లాంటి ముఖ్య నాయకులు హాజరవుతారని అనేక సాంస్కృతిక కల్చరల్ ప్రోగ్రామ్స్ ఉంటాయని బాలోత్సవ కమిటీ జిల్లా కార్యదర్శి టి. చెన్నయ్య తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఈరోజు బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలకు సంబంధించిన బ్రోచర్ మరియు పోస్టర్ను కమిటీ నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో యూపీఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ. మల్లయ్య, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, కిషోర్ ,రామేశ్వరయ్య, ఆంజనేయులు, కృష్ణయ్య పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వీపనగండ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలంటూ ఆదివారం వీపనగండ్ల మండల అధ్యక్షులు గోదల బీరయ్య యాదవ్ తో పాటు వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం ఓల్డ్ సుల్తాన్ నగర్ లో నవీన్ యాదవ్ సతీమణి వర్ష యాదవ్ తో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి నవీన్ యాదవుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాము రాజశేఖర్ మార్కెట్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి చిన్నారెడ్డి వెంకట్ రాజయ్య మోహన్ గౌడ్ బసవరాజ్ గౌడ్ చక్ర వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కేఎస్ఐ కాల్వలో మృతదేహం



**నాగర్ కర్నూల్ : నవంబర్ 02 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కుమ్మెర గ్రామ శివారులోని కేఎస్ఐ కాల్వలో గుర్తుతెలియని మృతదేహం తేలియాడుతూ కనిపించడంతో పశువుల కాపారులు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని బయటకుతీస్తేగానీ గుర్తుపట్టలేమని గ్రామస్తులు అన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సీ ఉంది.

# సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు



**కొల్లాపూర్ నవంబర్ 2 ప్రజా జ్యోతి.**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీని విమర్శించడం వారు మాట్లాడిన వాక్యాలను వెనక్కి తీసుకొని భారత దేశ ప్రజలకు సైనికులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని. కొల్లాపూర్ ఎన్టీఆర్ చివరస్త దగ్గర సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు.బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కేతూరి నారాయణ మాట్లాడుతూ.

పాకిస్తాన్ భారత్ పై దాడి చేసినా, భారత్ ప్రతిస్పందించలేదు అనే వ్యాఖ్యలు మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగి వారి వాక్యాలను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం వాన్ని హెచ్చరించారు. భారతదేశంలో ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే దుష్ప్రయత్నమే చేస్తున్నారు తప్ప వేరే ఆలోచన ఏమీ లేదని మాట్లాడారు. మన సైనికుల త్యాగాన్ని అపహాస్యం చేయడం దేశం కోసం త్యాగం చేసిన వీర జవాన్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా, బాధ్యత గల స్థాయిలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రాజకీయ వేదికపై నుండి అవమానకర వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నాలుగు ఓట్ల కోసం ఒక ముఖ్యమంత్రి స్థాయి మరచి మన దేశం గురించి మన దేశాన్ని కించపరుస్తూ మన సైన్యానికించపరుస్తూ హేళనగా మాట్లాడిన ముఖ్యమంత్రి రాబోయే రోజుల్లో మీకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడారు. అనంతరం వారిని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకున్న పోలీస్ శాఖ. కార్యక్రమంలో. రాష్ట్ర జిల్లా తాలూకా మండల గ్రామ స్థాయి బిజెపి పార్టీ నాయకులు ఉన్నారు.

# రోడ్డుకు ఇరువైపుల కంప తార చెట్ల తొలగింపు

### జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ




వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని కల్వరాల గ్రామానికి చెందిన రైతుల పంట పొలాలు వెలుగొండ రోడ్ కు ఇరువైపుల అధిక సంఖ్యలో ఉన్నాయి అని. ఆ రోడ్ వెంట పెద్ద ఎత్తున కంపదారు చెట్లు పెరిగి రైతుల రాకపోకలకు మరియు వారి వాహనాలకు ఇబ్బందిగా మారడంతో మెజార్టీ రైతులు రోడ్ కు ఇరువైపుల ఉన్న కంపదారు చెట్లను తొలగించాలని నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ దృష్టికి తీసుకురాగా వారు వెంటనే మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు ఆదివారం రోజు చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. చెట్ల తొలగింపు చేసినందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు కి జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ కి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు కొత్త గొల్ల స్వాములు ,అక్కల బాబు గౌడ్ పొచమోని వెంకటయ్య, పొచమోని స్వాములు రాజు యాదవ్ ,రంగపురం రాముడు ,పెబ్బేటి చిన్న వెంకటయ్య ,చింత దయాకర్ ,చిక్కేపల్లి వెంకటయ్య భాస్కర్ గౌడ్ రంగపురం స్వాములు , మండ్ల రాముడు మధుగని కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.



# సత్యనారాయణ రావు ఆత్మ శాంతి చేకూర్చాలని.

### కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ నేతలు.

**కొల్లాపూర్ నవంబర్ 2 ప్రజా జ్యోతి.** తెలంగాణ మాజీమంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన కొల్లాపూర్ తాలూకా వాసులు రాష్ట్ర మరియు.మండల నాయకులు.హైదరాబాదు కాక పేట్ లోని వారి నివాసంలో సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సత్యనారాయణ రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావునూ కలిసిన వారితోపాటు ఒక రెండు నిమిషాలు మౌనం పాటించి వారి తండ్రి ఆత్మ శాంతించాలని కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ నేతలు భగవంతుని కోరుకున్నారు. కార్యక్రమంలో. రాష్ట్ర నాయకులు



రంగినేని అభిలాష్ రావు. కొల్లాపూర్ టౌను వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిరాజ్ కట్ట శ్రీనివాస్. ఎన్మనబెట్ల బీఆర్ఎస్ నాయకులు మాలే భాస్కర్ గౌడ్. కేతావత్ సూర్య నాయక్ మీడికంటి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రేపటి నుంచి ప్రైవేటు కాలేజీలు బంద్

**తెలంగాణ :** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమైన ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు, రేపటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చాయి. దశలవారీగా ఉద్యమాలు చేపట్టాలని ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య నిర్ణయించింది. ఇందులో భాగంగా, నవంబర్ 6న లక్ష మంది సిబ్బందితో సభ, 10న పది లక్షల మంది విద్యార్థులతో లాంగ్ మార్చ్ 'చలో సెక్రటేరియట్' వంటి కార్యక్రమాలకు సిద్ధమయ్యారు.

# అథ్లెటిక్స్ పోటీలలో లక్ష్య కోచింగ్ సెంటర్ విద్యార్థుల ప్రతిభ





**నాగర్ కర్నూల్ : నవంబర్ 02 ప్రజా జ్యోతి** హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ ప్రాంగణంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో నాగర్ కర్నూల్ లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. అండర్ 10 లో 1 కిలోమీటర్ లో శ్రీనాథ్ నేహా బ్రౌన్ మెడల్స్ సాధించగా,అండర్12 లో 1 కిలోమీటర్లో అభినవ్ రెడ్డి గోల్డ్ మెడల్, అండర్ 15 లో 2 కిలోమీటర్లో గణేష్ గోల్డ్ మెడల్, విగ్నేష్ బ్రౌన్ మెడల్ సాధించగా,అండర్ 18 లో 2 కిలోమీటర్లో అజయ్ గోల్డ్ మెడల్ ను అనిల్ సిల్వర్ మెడల్ సాధించారు.విద్యార్థుల ప్రతిభను కోచ్ నారా మల్లేష్ ప్రశంసించి ఇలాంటి విజయాలు ఎంతో గర్వకారణమని భవిష్యత్తులో రాష్ట్రానికి కీర్తి తెచ్చేలా మరిన్ని పతకాలు సాధించాలన్నారు.

# ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ పోటీలు నాగర్ కర్నూల్ క్రీడాకారుల ప్రతిభ



**నాగర్ కర్నూల్ :నవంబర్ 02 ప్రజా జ్యోతి** ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ పోటీల్లో నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెట్లు ప్రతిభ చూపారు.బాలుర విభాగంలో నాగర్‌కర్నూల్ జిల్లా జట్టు రెండవ స్థానాన్ని సాధించింది,బాలికల విభాగం నుండి ముగ్గురు, బాలుర విభాగం నుండి నలుగురు క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు ఘనంగా సన్మానించారు. జిల్లాకు కీర్తి తీసుకువచ్చిన విద్యార్థులను తల్లిదండ్రులను, ఉపాధ్యాయులు, అభినందించి క్రీడలతో పాటు విద్యలోనూ సమాన ప్రతిభ కనబరచాలని అధికారులు పిలుపునిచ్చారు.

# హార్మోనిస్ట్ పండిట్ యస్. రమణారావు కు తోటి కళాకారుల ఆర్థిక సాయం





## కళాకారులు పరస్పర సహకారంతో నిలబడే ఈ చర్య స్థానికంగా ప్రశంసలు పొందుతోంది.

**చిన్నంబావి మండలం, నవంబర్ 2 (ప్రజా జ్యోతి)** పెబ్బేర్ మండలానికి చెందిన ప్రముఖ హార్మోనిస్ట్ పండిట్ యస్. రమణారావు గారు వృద్ధాప్యంతో పాటు అనారోగ్య సమస్యలతో మంచాన పడి జీవిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న తోటి కళాకారులు మరియు నాట్యమండలి సభ్యులు మాస్టారు గారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సానుభూతితో ముందుకు వచ్చారు.రమణారావు గారి శిష్యుడైన కొప్పునూర్ గ్రామానికి చెందిన బిజినవేముల వెంకటేశ్వర్లు, విగ్నేశ్వర నాట్య కళామండలి సభ్యులు, పెద్దదగడ తిరుమలనాథ కళా నాట్యమండలి నుండి సత్తూరి పద్మ గౌడ్, అలాగే వనపర్తి జిల్లా కళాకారులు జిల్లా అధ్యక్షుడు ఉమా మహేష్, ఏ. సర్వారెడ్డి, సితార టైలర్ వెంకటేశ్వర్లు తదితరులు మాస్టారు గారికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా తోటి కళాకారులు గురువు గారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.తన గురువు గారి పట్ల అపారమైన గౌరవాన్ని వ్యక్తం చేస్తూ శిష్యుడు బిజినవేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "గురువు గారి సంగీత దిశానిర్దేశంలో నేను 16 నాటకాల్లో, 20 వేషాల్లో నటించాను. 500కి పైగా ప్రదర్శనల్లో పాల్గొనడం నాకు గర్వకారణం. మాస్టారు గారి సంగీతం, డైరెక్షన్ అపూర్వమైనది. అలాంటి మాస్టారుకి ఎంత సాయం చేసినా తక్కువే. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని శిష్యులు తమ వంతు సాయం అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అన్నారు.కళాసేవలో గడిపిన జీవితానికి తోటి కళాకారులు ఇస్తున్న ఈ మానవీయ మద్దతు సామాజిక వర్గాల్లో ఆదర్శంగా నిలుస్తోంది.

# పేద ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం


## ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

## ఐక్యత ఫౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య సేవలు




**కల్వకుర్తి,నవంబర్ 2 ( ప్రజా జ్యోతి) :** పేద ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమని ఐక్యత పౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా కార్యక్రమంలో భాగంగా ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుబాటులో లేక ప్రజలు ఆరోగ్యం పై శ్రద్ధ చూపలేకపోతున్నారన్నారు. చిన్న చిన్న సమస్యలను కూడా పెద్ద సమస్యలుగా భావించి వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, అలాంటి వారికి ఆరోగ్యం పై అవగాహన కల్పించడం కోసమే ఈ మొబైల్ హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే కంటి సమస్యలతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పేద ప్రజల ఆరోగ్యాని దృష్టిలో ఉంచుకొని ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ చూపులేని ప్రజలకు కంటిచూపుందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆర్థిక భారంతో వైద్య పరీక్షలు చేయించుకోలేని నిరుపేద ప్రజల ఆరోగ్య పరిస్థితిని వివరించే అందుకే సిబిపి, క్రియేటినినే, బిలిరుబిన్, రాబ్స్, కొలెస్ట్రాల్, థైరాయిడ్ వంటి వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తూ, ప్రజల వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించి వారికి తగిన నివారణ చర్యలను సూచిస్తున్నామన్నారు. ఈ క్యాంపులో దాదాపు 300 మంది హాజరయ్యారు. వారిలో 239 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఉచిత మొబైల్ హెల్త్ క్యాంపును నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యం గురించి ఇంత గొప్ప ఆలోచనతో ముందుకు వచ్చి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటాం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ సర్పంచ్ లింగమయ్య,గ్రామ సీనియర్ నాయకులు బంగారయ్య,మధు,కృష్ణయ్య శెట్టి, మల్లారెడ్డి,మధు సూదన్ రెడ్డి,కేశవులు, రవి, నంద్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఐ డి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా విజిట్ చేసిన ఎంఈఓ




**కొల్లాపూర్ నవంబర్ 2 ప్రజా జ్యోతి.** మండల విద్యాధికారి ఇమ్మానుయేలు ఓపెన్ స్కూల్ మరియు ఓపెన్ ఇంటర్మీడియట్ ఆర్ ఐ డి. ప్రభుత్వ పాఠశాల జరుగుతున్నాయా లేవా అని ఆకస్మికంగా విజిట్ చేశారు. విద్యార్థులతో ప్రభుత్వం కల్పించిన వెసులుబాటును మీరందరూ కూడా సద్వినియోగపరుచుకోవాలని, మీ స్నేహితుడు ఎవరైనా ఉంటే వారిని కూడా చేర్పించాలని విద్యార్థులకు సూచించారు. పని చేసుకుంటూ ఇంకా చదువుకోవాలని కోరిక కలిగిన విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ స్కూల్ ఇది ఒక చక్కగా చదువుకొనుటకు ఇదొక మంచి మార్గం. తక్కువగా చదువుకొని ఉద్యోగాలు పొందినటువంటి వారికి వారి యొక్క ప్రమోషన్ కు ఈ సర్టిఫికెట్ చక్కగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఇది హాలిడేస్ లోనే ఉంటుంది కాబట్టి మిగతా సమయాలలో పనిచేసుకొనుటకు వెసులుబాటు ఉంటుంది. విద్యర్థులకు క్రమము తప్పకుండా రావాలని, హాజరు కూడా పరిశీలించడం జరుగుతుందని సూచించారు. అటు తర్వాత విద్యార్థినీ విద్యార్థులకు .ఎస్.ఎస్.సి. మరియు ఇంటర్. పాఠ్యపుస్తకాల పంపిణీచేశారు. కార్యక్రమంలో టాస్ ఇంచార్జి నిరంజన్. సబ్జెక్టు టీచర్ అయినా మహమ్మద్ అలీ. వారితో పాటు ఉన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల గ్రామానికి చెందిన జక్కుల బాలమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఫోన్లో కుటుంబ సభ్యులను పరామర్శించి బాలమ్మ మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలు కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసనిచ్చారు. అందజేసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దారమోని గణేష్, కాజా, సాయిబాబా, పెద్దిరాజు, చంద్రయ్య, శ్రీను, సురేందర్, మేస్త్రిరి శీను, ఉన్నారు.

## మైనర్ బాలిక ఎంగేజ్మెంట్ కు సహకరించిన వారిపై కేసు నమోదు. ఎస్ఐ కే రాణి.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి చెందిన నల్లబోతుల అల్లి బాబు మైనర్ కుమార్తెతో అదే గ్రామానికి చెందిన భూపని రాజేష్ అక్టోబర్ ఏడో తారీఖున ఎంగేజ్మెంట్ జరిగింది. మైనర్ బాలికతో ఎంగేజ్మెంట్ చేసుకున్నందుకు రాజేష్ పైన అందుకు సహకరించిన అమ్మాయి తండ్రి అల్లి బాబు మీద మరియు అబ్బాయి తండ్రి భూపని కన్నయ్య తల్లి భూపాణి చెన్నమ్మ మీద బాల్య వివాహ నిషేధ చట్టం కింద కేసు నమోదు చేసినట్టు ఎస్సై కి రాణి తెలిపారు.

# మహిళల గౌరవం రక్షణలో షీటీమ్స్ ముందంజ

## ఈవ్‌టీజింగ్‌పై షీ టీమ్స్ దండయాత్ర యువతకు కౌన్సెలింగ్ ద్వారా హెచ్చరిక

**మహబూబ్ నగర్ నవంబర్ 02 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**
మహబూబ్‌నగర్ పట్టణంలో మహిళల భద్రతకు అంకిత భావంతో పనిచేస్తున్న షీ టీమ్స్ సిబ్బంది ఈవ్‌టీజింగ్‌పై మరోసారి గట్టిగా స్పందించారు. న్యూ టౌన్ ప్రాంతంలో కొందరు విద్యార్థులు బహిరంగ ప్రదేశంలో అసభ్యంగా ప్రవర్తిస్తూ మహిళలను వేధిస్తున్నట్టు గుర్తించిన పోలీసులు వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని భరోసా సెంటర్‌కు తరలించారు. తదనంతరం ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ,"యువత తమ



ప్రవర్తనలో జాగ్రత్తగా ఉండాలి. మహిళల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ఈవ్‌టీజింగ్, అసభ్య ప్రవర్తనలు సమాజంలో అసహనీయమైనవి. ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ సిబ్బంది పాల్గొని, యువతకు చట్టపరమైన అవగాహన, సామాజిక బాధ్యతలపై సూచనలు అందించారు.

# నవంబర్ 4న, రెడ్డి సంఘాల నిరసన దీక్ష

## రెడ్డి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవ రెడ్డి

**నాగర్ కర్నూల్ : నవంబర్ 02 ప్రజా జ్యోతి**
నవంబర్ 4న, హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్షను నిర్వహిస్తున్నట్లు రెడ్డిజాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండకింది మాధవరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెడ్ల సంక్షేమం, ఐక్యత, రిజర్వేషన్ల కోసం ఈ దీక్ష నిర్వహిస్తున్నామని, గత 10 ఏళ్లుగా రెడ్ల హక్కుల కోసం ఉద్యమాలు కొనసాగింపులో భాగగంగా ఈ దీక్షను చేపట్టినట్లు మాధవ రెడ్డి అన్నారు. ఉదయం 11 గంటలకు ఇందిరా పార్క్ నడిఒడ్డున దీక్ష ప్రారంభమవుతుందని అన్నారు. వర్గాలకు టెట్ మార్కులు 90 నుండి 75కు తగ్గించాలని, అన్ని పోటీ పరీక్షల్లో వయో పరిమితి సడలింపు ఇవ్వాలని, రెడ్డి కార్పొరేషన్ పాలకవర్గం నియమించి నిధులు మంజూరు చేయాలని, బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విధ్యా, ఉద్యోగ పరీక్షల రుసుములు తగ్గించాలని, చట్టబద్ధమైన కమిషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా రెడ్డి సంఘాలు దీక్షకు పిలుపునిచ్చినట్లు మాధవ రెడ్డి తెలిపారు.



# దేశాన్ని, గాని దేశ సైనికులను గాని అవమానిస్తే ఊరుకునేది లేదు





## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయకుండా అడ్డుకున్న పోలీసులు

**(ప్రజా జ్యోతి ).**
గండేడ్ మండల దేశయపల్లి ఎక్స్ రోడ్డు దగ్గర ఈరోజు రాస్తారోకో బిజెపి నాయకులు చేయడం జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి భారత సైనికులను అవమానించే విధంగా శుక్రవారం జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన మాటలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్నం చేయాలని పిలిపి ఇవ్వడం జరిగింది దానిలో భాగంగా దేశ పల్లి ఎక్స్ రోడ్లో ఉమ్మడి గండేడ్ మండలం బిజెపి నాయకులు రాస్తారోకో చేయడం జరిగింది మండల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి మూస నర్సింలు మాట్లాడుతూ. దేశ సైనికులను అవమానం కలిగేలా మాట్లాడిన రేవంత్ రెడ్డి వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. మనం ఇక్కడ సురక్షితంగా ఉన్నామంటే దానికి కారణం దేశ సరిహద్దుల్లో ఎల్లవేళలా మనల్ని రక్షిస్తున్న సైన్యం అట్లాంటి సైన్యాన్ని ఓట్ల కోసం దూషించడం సరికాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉమ్మడి మండల అధ్యక్షులు మూస నర్సింలు ,విజయకుమార్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శిలు నరహరెడ్డి కాశీనాథ్ పవన్ శ్రీనుఉపాధ్యక్షులు భద్రేశ్వర్ బీజేవైఎం అధ్యక్షుడు రవీందర్ బిజెపి నాయకులు చందు కృష్ణ తదితరులు పాల్గొన్నారు